ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 30.07.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రాజ్యసభలో పబ్లిక్ ఎగ్జామినేషన్స్ సవరణ బిల్లు 2026ను – సభ పరిశీలన, ఆమోదం కోసం ఈరోజు ప్రవేశపెట్టనున్నారు.
2. నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై విద్యార్థుల నిరసన సందర్భంగా జరిగిన పోలీసు చర్య ఆరోపణలపై ప్రతిపక్షాల ఆందోళనల మధ్య లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది.
3. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు భారతదేశ ఎగుమతులు 15 శాతం వృద్ధిని నమోదు చేశాయని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ తెలిపారు.
4. కామన్వెల్త్ క్రీడలలో పారా అథ్లెటిక్స్ విభాగంలో పురుషుల 100 మీటర్ల టి47 ఫైనల్‌లో దిలీప్ మహాదు గావిట్ స్వర్ణం సాధించగా, మహమ్మద్ బాసిల్ రజతం కైవసం చేసుకున్నారు.

## RS - PUBLIC EXAMINATION BILL

రాజ్యసభలో పబ్లిక్ ఎగ్జామినేషన్స్ సవరణ బిల్లు 2026ను – పరిశీలన, ఆమోదం కోసం ఈరోజు ప్రవేశపెట్టనున్నారు. ఈ మధ్యాహ్నం సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ బిల్లును సభలో ప్రవేశపెడతారు.

ఉదయం 11 గంటలకు సభ సమావేశమైనప్పుడు ఛైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ జీరో అవర్‌ను చేపట్టారు. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ సవరణ బిల్లు 2026ను పరిశీలన , ఆమోదం కోసం

ప్రవేశపెట్టాలని కోరుతూ డాక్టర్ జితేంద్ర సింగ్ నుండి అందిన నోటీసును ఆమోదించినట్లు చైర్మన్ తెలిపారు. ఈ బిల్లును నిన్న లోక్‌సభ ఆమోదించింది.

బైట్ ... సిపి రాధాకృష్ణన్, ఉప రాష్ట్రపతి

ఈ చట్టం అనేక ముఖ్యమైన నిబంధనలను కలిగి ఉంది. ఇందులో పదేళ్ల వరకు జైలు శిక్ష, పది కోట్ల రూపాయల వరకు జరిమానా, దోషుల ఆస్తుల జప్తు వంటి కఠినమైన శిక్షలు ఉన్నాయి. కేసుల సత్వర పరిష్కారం కోసం ప్రతి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రపాలిత ప్రాంతాలు ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని ఈ చట్టం నిర్దేశిస్తుంది. పోలీసు స్టేషన్‌లో సమాచారం నమోదైన తేదీ నుండి రెండు నెలల్లోపు నేరాలపై దర్యాప్తు పూర్తి చేయాలని, ఛార్జ్‌షీట్ దాఖలైన మూడు నెలల్లోపు విచారణ పూర్తి కావాలని ఈ బిల్లు స్పష్టం చేస్తోంది.

**NSD**

## LS - ADJOURN

నీట్ పరీక్ష  పేపర్ లీకేజీపై విద్యార్థుల నిరసన సందర్భంగా జరిగిన పోలీసు చర్య ఆరోపణలపై ప్రతిపక్షాల ఆందోళనల కారణంగా లోక్‌సభ మధ్యాహ్నం  2 గంటల వరకు వాయిదా పడింది. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభమైనప్పుడు , గ్లాస్గోలో జరిగిన 23వ కామన్వెల్త్ గేమ్స్‌లో పురుషుల 100 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణ పతకం సాధించిన పారా అథ్లెట్ దిలీప్ గావిట్ , రజత పతకం కైవసం చేసుకున్న మొహమ్మద్ బాసిల్‌ను స్పీకర్ ఓం బిర్లా అభినందించారు. సభ తరఫున బిర్లా క్రీడాకారులు అందరికీ, వారి కోచ్‌లకు అభినందనలు తెలిపారు.

ఆ తర్వాత, స్పీకర్ క్వశ్చన్ అవర్‌ను చేపట్టడానికి ప్రయత్నించినప్పుడు , విద్యార్థుల నిరసన సందర్భంగా జరిగిన పోలీసు చర్య ఆరోపణలపై ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడం ప్రారంభించారు. ఈ అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా  ఒక ప్రకటన చేయాలని ప్రతిపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు. క్వశ్చన్ అవర్ సమయంలో సభ కార్యకలాపాలకు ఆటంకం

కలిగించవద్దని సభలోనూ, ఫ్లోర్ లీడర్ల సమావేశంలోనూ ఎంపీలందరికీ విజ్ఞప్తి చేసినట్లు స్పీకర్ తెలిపారు. సభ కార్యకలాపాలను అడ్డుకోవడం పార్లమెంటరీ సంప్రదాయాలకు తగినది కాదని బిర్లా పేర్కొన్నారు. గందరగోళం కొనసాగడంతో, స్పీకర్ సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు.

బైట్ ... ఓం బిర్లా, లోక్ సభ స్పీకర్

**NSD**

**PREZ-TRIBAL COMMUNITIES**

చత్తీస్‌గఢ్‌లోని బస్టర్ దసరా ఉత్సవంలో కీలక పాత్ర పోషిస్తున్న వివిధ గిరిజన సంఘాల ప్రతినిధులు ఈరోజు రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలవనున్నారు. ఈ 164 మంది సభ్యుల ప్రతినిధి బృందంలో పర్గానా , మాంఝీలు, చాల్కీలు, కమ్యూనిటీ నాయకులు, గిరిజన యువ కళాకారులు , బస్టర్‌కు చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీతలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయ్ కూడా హాజరుకానున్నారు.

**NSD**

**PIYUSH GOYAL - MERCHANDISE EXPORTS**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు భారతదేశ ఎగుమతులు 15 శాతం వృద్ధిని నమోదు చేశాయని వాణిజ్య , పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ తెలిపారు. JRD టాటా మెమోరియల్ లెక్చర్ 2026లో ప్రసంగిస్తూ మంత్రి.... పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ప్రపంచ వాణిజ్య మార్గాలకు అంతరాయాలు ఏర్పడినప్పటికీ దేశ ఎగుమతులు స్థిరంగా ఉన్నాయని అన్నారు. పశ్చిమాసియాలో సంఘర్షణలు కీలకమైన షిప్పింగ్ కారిడార్లలో అంతరాయాల వల్ల ప్రపంచవ్యాప్తంగా వ్యాపారాలు అనిశ్చితిని ఎదుర్కొంటున్నప్పటికీ, భారతదేశ ఎగుమతుల పనితీరు దేశ ఆర్థిక ప్రాతిపదికల బలాన్ని ప్రతిబింబిస్తుందని మంత్రి తెలిపారు.

ముడి చమురు , పెట్రోలు, డీజిల్, గ్యాస్ మార్కెట్లలో అస్థిరత , అలాగే హోర్ముజ్ జలసంధి చుట్టూ ఉన్న అనిశ్చితి, రెడ్ సీ సంక్షోభంతో సహా నిరంతర ప్రపంచ సవాళ్లతో - ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం గడిచిందని మంత్రి తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అనేక అనిశ్చితులు ఉన్నప్పటికీ, గత ఆర్థిక సంవత్సరంలో 7.7 శాతం వృద్ధితో భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని గోయల్ పేర్కొన్నారు.

బైట్ ... పియూష్ గోయల్, కేంద్ర మంత్రి

**NSD**

**DAY-BYELECTION**

బీహార్, గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల ఉపఎన్నికలకు పోలింగ్ కొనసాగుతోంది. బిహార్‌లోని బంకిపూర్ నియోజకవర్గం, గుజరాత్‌లోని మంజ్‌లాపూర్, మధ్యప్రదేశ్‌లోని దతియా నియోజకవర్గాలకు ఓటింగ్ జరుగుతోంది. ఉదయం 9 గంటల వరకు పాట్నాలోని బంకిపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 4.61 శాతం, గుజరాత్‌లోని మంజ్‌లాపూర్ నియోజకవర్గంలో 6.06 శాతం , మధ్యప్రదేశ్‌లోని దతియాలో 12.94 శాతం ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఈ పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది.

**NSD**

**FUR. REV. CWG MEDALS**

కామన్వెల్త్ క్రీడలలో పారా అథ్లెటిక్స్ విభాగంలో భారత్ చరిత్ర సృష్టించింది. పురుషుల 100 మీటర్ల టి47 ఫైనల్‌లో దిలీప్ మహాదు గావిట్ స్వర్ణం సాధించగా, మహమ్మద్ బాసిల్ రజతం కైవసం చేసుకున్నారు. పురుషుల లాంగ్ జంప్‌లో మురళీ శ్రీశంకర్ రజత పతకం

గెలుపొందాడు ఈ రజత పతకంతో మురళీ శ్రీశంకర్ కామన్వెల్త్ క్రీడలలో రెండు పతకాలు సాధించిన మొదటి భారతీయ పురుష లాంగ్ జంపర్‌గా గుర్తింపు పొందారు. భారత్ మూడు స్వర్ణాలు, తొమ్మిది రజతాలు, మూడు కాంస్యాలతో సహా మొత్తం 15 పతకాలతో పట్టికలో ఎనిమిదవ స్థానానికి చేరుకుంది.

**NSD**

**VP-DILIP COMMONWEALTH**

గ్లాస్గో కామన్వెల్త్ గేమ్స్ 2026లో పురుషుల 100 మీటర్ల T47 ఈవెంట్‌లో పారా-అథ్లెట్ దిలీప్ మహదు గావిట్ స్వర్ణ పతకం సాధించినందుకు , మొహమ్మద్ బాసిల్ రజత పతకం గెలుచుకున్నందుకు ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అభినందించారు. అలాగే , పురుషుల లాంగ్ జంప్‌లో రజత పతకం కైవసం చేసుకున్న మురళీ శ్రీశంకర్‌ను కూడా ఉప రాష్ట్రపతి అభినందించారు.

**NSD**

**IMD WEATHER**

మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ప్రాంతాలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కు రుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అలాగే ఈశాన్య భారతదేశం , తూర్పు మధ్యప్రదేశ్, తూర్పు రాజస్థాన్ , గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ , కేరళ, మాహె, కొంకణ్, గోవా, కర్ణాటక, మరాత్వాడా, పంజాబ్, పశ్చిమ బెంగాల్, తెలంగాణ, ఉత్తరాఖండ్, విదర్భ ప్రాంతాలలో కూడా ఈరోజు భారీ నుండి చాలా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

**BS:: KAMINI DPP 30.07.2026**

**RS - PUBLIC EXAMINATION BILL**

Rajya Sabha to take up the Public Examinations (Prevention of Unfair Means) Amendment Bill, 2026 for consideration and passing. Minister of State for Personnel, Public Grievances and Pensions Dr Jitendra Singh will move the Bill this afternoon.

When the House met at 11 AM, the Chairman CP Radhakrishnan took up Zero Hour. The Chairman said, he has admitted the notice received from Dr Jitendra Singh regarding moving the Public Examinations (Prevention of Unfair Means) Amendment Bill, 2026 bill for consideration and passing. He said, the copy of the bill has been circulated to the members so that they can move amendments. The bill was passed by the Lok Sabha yesterday.

**(S/B- C P Radhakrishnan)**

The legislation incorporates several significant provisions, including stringent penalties such as imprisonment for up to ten years, fines of up to ten crore rupees, and the seizure of the properties of convicted offenders. To ensure the expeditious disposal of cases, the legislation mandates that every State Government and Union Territory Administration establish Special Fast Track Courts. It provides that investigations into offences must be completed within two months from the date the information is recorded at the police station. The trials must be concluded within three months from the filing of the chargesheet.

**<><>DIPENDRA/ANAND/1149 HRS**

**BS:: KAMINI DPP 30.07.2026**

**LS - ADJOURN**

Lok Sabha has been adjourned till 2 PM following opposition uproar over alleged police action during students' protest over NEET exam issue.

When the House met for the day at 11 AM, Speaker Om Birla congratulated Para athlete Dilip Gavit for winning a gold medal and Mohammed Basil for clinching silver medal in the Men’s 100 metre race at the 23rd Commonwealth Games at Glasgow. On behalf of the House, Mr Birla congratulated and extended best wishes to all the players and their coaches for enhancing the nation’s pride.

Later, when the Speaker tried to take up the Question Hour, the opposition members started sloganeering over alleged police action during students' protest. Opposition MPs demanding a statement from Union Home Minister Amit Shah over the issue. Mr. Birla said, Question Hour

belongs to the Members, and it is the most important business. The Speaker said that it was appealed to all MPs, both in the House and during the meeting of floor leaders, not to disrupt the proceedings of the House during Question Hour. Mr Birla said that obstructing the proceedings of the House is not in accordance with parliamentary traditions.

**(S/B- Om Birla)**

As the uproar continued, the Speaker adjourned the House till 2 PM.

**<><>DIPENDRA/ANAND/1123**

**SHUKLA : GOPAL MP-I 30.07.2026**

**PREZ-TRIBAL COMMUNITIES**

Representatives of various tribal communities who play a significant role in the Bastar Dussehra festival in Chhattisgarh will meet President Droupadi Murmu at Rashtrapati Bhavan today. The 164-member delegation includes Pargana, Manjhis, Chalkis, community leaders, renowned tribal youth artists associated with Bastar Pandum, representatives of tribal communities, and Padma Shri awardees from Bastar. Chhattisgarh Chief Minister Vishnu Deo Sai will also be present on the occasion.

**VIKALP SHUKLA/RAIPUR/MAIL/0720**

**SHUKLA MP-I 30.07.2026**

**PIYUSH GOYAL - MERCHANDISE EXPORTS**

Commerce and Industry Minister Piyush Goyal has said that India's merchandise exports have registering a 15 per cent growth so far in the current financial year despite red sea crisis and global turmoil. He said, despite these headwinds, India's merchandise exports have grown by 15 per cent during the April-July period. Delivering the JRD Tata Memorial Lecture 2026, Mr Goyal said, the country's merchandise exports remained resilient despite mounting geopolitical tensions and disruptions to global trade routes. The minister said India's export performance reflects the strength of the country's economic fundamentals even as businesses worldwide grapple with uncertainty stemming from conflicts in West Asia and disruptions in key shipping corridors.

The minister said the first quarter of current financial year has been

marked by persistent global challenges, including volatility in crude oil, petrol, diesel and gas markets, as well as uncertainty surrounding the Strait of Hormuz and the continuing Red Sea crisis.

Highlighting India's broader economic performance, Mr Goyal said the country remained the world's fastest-growing major economy, recording 7.7 per cent growth in the previous financial year despite a lot of uncertainties around the world.

**MAYUR/IANS/0733**

**BS DP-I 30-07-2026**

**DAY-BYELECTION**

Polling is underway for by-elections in three Assembly constituencies in Bihar, Gujarat, and Madhya Pradesh. Voting is taking place for Bankipur constituency in Bihar, Manjalpur in Gujarat, and Datia in Madhya Pradesh. According to the Election Commission, voter turnout was registered 4.61 per cent till 9 AM in the Bankipur Assembly constituency in Patna. In Manjalpur constituency of Gujarat, voter turnout stood at 6.06 per cent till 9 AM. In Datia in Madhya Pradesh voter turnout was recorded at 12.94 per cent till 9 AM. Polling which began at 7 AM, will continue till 6 PM.

**SANYUKTA/ECI/CB/1032**

**BS DP-I 30-07-2026**

**VP-DILIP COMMONWEALTH**

Vice President CP Radhakrishnan today congratulated country's para-athletes Dilip Mahadu Gavit on winning the gold medal and Mohammed Basil Morssinganakath on securing the silver medal in the Men's 100 metre T47 event at the Glasgow Commonwealth Games 2026. The Vice President also congratulated Murali Sreeshankar on clinching the silver medal in the Men's Long Jump at the Games. In a social media post, the Vice President said that country's remarkable performances, including a historic gold-silver finish in para athletics and Murali Sreeshankar's consecutive Commonwealth silver medals, are a testament to the talent, determination and sporting excellence of the country's athletes. He also wished the medal winners continued success as they bring greater glory to the nation.

**NISHA/VISHNU/1011 HRS**

**SHUKLA MP-I 30-07-2026**

**IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast very to extremely heavy rainfall at places over Madhya Maharashtra and West Madhya Pradesh today. Heavy to very heavy rainfall is also expected today over parts of north-east India, East Madhya Pradesh, East Rajasthan, Gujarat Region, Himachal Pradesh, Kerala & Mahe, Konkan & Goa, Coastal Karnataka, Marathwada, Punjab, Sub Himalayan West Bengal, Telangana, Uttarakhand and Vidarbha. IMD also predicted heavy rainfall over Delhi, West Uttar Pradesh, Haryana, Chandigarh, Chhattisgarh, Jammu and Kashmir, Ladakh, and Lakshadweep today. According to the weather agency thunderstorm and lightning are expected today in places over Andaman and Nicobar Islands, Lakshadweep, Maharashtra, Tamil Nadu Puducherry, Coastal Andhra Pradesh, Interior Karnataka, Kerala, Mahe, Konkan and Goa, Karaikal and West Madhya Pradesh.

**AKSHIT/0734**

India scripted history in para athletics at the Commonwealth Games, securing a historic one-two finish in the men's 100m T47 final as Dilip Mahadu Gavit won the gold and Mohammed Basil Morssinganakath claimed the silver. Gavit clocked a Games record and season-best time of 10.71 seconds to take the top spot, while Basil produced his season-best 10.83 seconds to finish second in a closely-fought race. These medals medals lifted India to eighth spot in the standings with overall tally to 15 medals including three gold, nine silver and three bronze.